క్లుప్తంగా

నీలగిరి మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



నల్లగొండ టూటౌన్: నీలగిరి మున్సిపల్ కమిషనర్‌గా సయ్యద్ ముసాబ్ అహ్మద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన ముసాద్ అహ్మద్‌కు ఇటీవల కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మొదట ఇక్కడికి బదిలీ అయిన సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌ను ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు బదిలీ చేసింది.

కేతేపల్లి ఎంపీడీఓగా బి.శ్రీనివాసరావు

కేతేపల్లి: కేతేపల్లి ఎంపీడీఓగా బి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన వై.హరికృష్ణ జోగులాంబ గద్వాల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్యాపేటలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై కేతేపల్లికి వచ్చారు. శ్రీనివాసరావుకు సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

చిట్యాల ఎంపీడీఓగా జయలక్ష్మి



చిట్యాల: చిట్యాల ఎంపీడీఓగా ఎస్‌పీ.జయలక్ష్మి శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఆమె సంగారెడ్డి జిల్లా నుంచి బదిలీపై చిట్యాలకు వచ్చారు. కాగా చిట్యాల ఎంపీడీఓగా విధులు నిర్వహించిన బి.లాజర్ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ఎంపీడీఓగా బదిలీ అయ్యారు.

బాధ్యతలు స్వీకరించిన జయరామ్



కనగల్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జయరాం శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శులు ఆయనకు స్వాగతం పలికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీఎంగా సైదులు

మర్రిగూడ: మర్రిగూడ ఏపీఎంగా కస్పరాజు సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం సంకు హరి కట్టంగూరు మండలానికి బదిలీపై వెళ్లారు.

మునుగోడు ఎంపీడీఓగా పూజ



మునుగోడు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.పూజ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆర్.భాస్కర్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి బదిలీ అయ్యారు. పూజ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల నుంచి మునుగోడుకు బదిలీపై వచ్చారు.

మర్రిగూడ ఎంపీడీఓగా చినమునయ్య



మర్రిగూడ: మర్రిగూడ మండల ఎంపీడీఓగా జి.చినమునయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన జె.వెంకటేశ్వర్‌రావు సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలానికి బదిలీపై వెళ్లారు.

కట్టంగూర్ ఎంపీడీఓగా జ్ఞాన ప్రకాశ్‌రావు



కట్టంగూర్ : కట్టంగూర్ ఎంపీడీఓగా పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ పి.సునిత బదిలీపై సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలానికి వెళ్లారు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం ఎంపీడీఓగా పనిచేసిన జ్ఞాన ప్రకాశ్‌రావు బదిలీపై కట్టంగూర్‌కు వచ్చారు.

నార్కట్‌పల్లి ఎంపీడీఓగా ఉమేష్



నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి ఎంపీడీఓగా కతురోజు ఉమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీఓగా పనిచేసిన యాదగిరి బదిలీపై సంగారెడ్డికి వెళ్లారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండటౌన్: ప్రజల ఆహార శైలితోనే షుగర్ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతోందని స్పెషల్ మొబైల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె.సౌందర్య అన్నారు. నల్లగొండ పట్టణ పరిధి మర్రిగూడెంలోని కల్వరి కరుణ చర్చిలో లయన్స్ క్లబ్ శక్తి న్యూవాయిసెస్, ఇండియన్ పొడియాట్రీ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోనూ ఇలాంటి శిబిరాలు నిర్వహించాలని కోరారు. డాక్టర్లు కేవీఎస్‌ఎస్ సంతోష్ మూర్తి, రిషికేష్, పుల్లారావు, లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిసెస్ అధ్యక్షురాలు ఝాన్సీరాణి పసలపూరి, కోశాధికారి సరిత, వైస్ ప్రెసిడెంట్ ఇందిరా, లయన్స్ క్లబ్ సభ్యులు కేవీ ప్రసాద్, కార్యక్రమ ఆర్గనైజర్ గ్రేస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మాడుగులపల్లి : కొత్తగూడెం గ్రామానికి చెందిన సింగం అంజయ్య (50) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు అందజేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కనగల్: పానుగోడు గ్రామంలో ఎస్‌ఆర్ ఈజీఎస్ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ మెరుగు శివయ్య ప్రారంభించారు. మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, జోగు రవి, మల్లెబోయిన దామోదర్, పిచ్చయ్య పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా ఎఫ్‌సీఐ, బేవరేజెస్, పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలీలు కలెక్టరేట్ నుంచి క్లాక్‌టవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎండీ. సలీం, దండంపల్లి సత్తయ్య, ఆవురేషు మారయ్య, కాడింగ్ రవికుమార్, చల్ల యాదయ్య, లొడంగి ఉపేందర్, పల్లె నగేష్, వెంకన్న, నకిరెకంటి సత్తయ్య, శ్రీనివాస్, పాండు, శ్రీరాములు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ వద్ద ధర్నా

నల్లగొండటౌన్: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు క్లాక్ టవర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల సహజ వనరులను కార్పొరేట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఆర్.ఆచారి, జ్వాలా వెంకటేశ్వర్లు, ఎండీ మోహినుద్దీన్, దండంపల్లి సత్తయ్య, పాణ్యం వెంకట్రావు, బి.గుర్రం వెంకటరెడ్డి, రావుల వీరేష్, ఎండీ.సలీం, సుంకిశాల వెంకన్న, దొనకొండ వెంకటేశ్వర్లు, ఇందూరు సాగర్, యనమల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నిరసన

భారత్ బంద్‌కు మద్దతుగా పానగల్‌లో ఆటో డ్రైవర్లు కాసేపు ఆటోలను ఆపి నిరసన తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు బొంత రోశయ్య, సింగ మహేష్, సతీష్, భూపతిరాజు, వెంకన్న, బాలరాజు సత్తయ్య పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పి. సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని అప్పాజిపేట గ్రామంలో కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. శేఖర్, సైదులు, వాసిరెడ్డి, మణెమ్మ, రేణుక, పార్వతమ్మ, వెంకన్న, మురళి పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

రామగిరి(నల్లగొండ): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా తిప్పర్తి మార్కెట్ యార్డు నుంచి సెంటర్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.సీఐటీయూ మండల కన్వీనర్ బి.గణేశ్, మన్నెం భిక్షం, మంగమ్మ, టి.పార్వతమ్మ, పూలమ్మ, పాలడుగు చంద్రయ్య, శ్రీనివాస్‌చారి, యాదమ్మ, సైదమ్మ, కోటిరెడ్డి, వసంత, రమణ, సైదులు, జానయ్య, నాగయ్య పాల్గొన్నారు.

కనగల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి విమర్శించారు. శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26000 వేతనం అమలు చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కందుల సైదులు, ఐద్వా మండల కార్యదర్శి సుల్తానా, అక్రమ్, బ్రహ్మానంద రెడ్డి, విజయ్, నర్సింహ, భిక్షం, మంజుల, ఆజీ, మన్మధ పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: క్లాక్‌టవర్ వద్ద నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు



కేతేపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు



మునుగోడు: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు



చిట్యాల: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



నకిరేకల్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



చండూరు: రాస్తారోకో చేస్తున్న కార్మికులు

కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

మునుగోడు: అసంఘటిత రంగాల్లో పనిచేసి 55 ఏళ్లు పైబడిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్జ రామచంద్రం, బండా శ్రీశైలం, చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, ఈద యాదయ్య, దాం ఖాసీం, చండపాక యాదయ్య, భిక్షం, నర్సింహ, చిరంజీవి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా చిట్యాలలో శుక్రవారం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: గ్రామీణ బంద్ మర్రిగూడలో ప్రశాంతంగా ముగిసింది. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ మండల కన్వీనర్ ఏర్పుల యాదయ్య, సీపీఐ నాయకులు బుర్ర శేఖర్, అబ్బనగోని కృష్ణయ్య, ఎరుకలి యాదయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఐకేపీ వీఓఏలు, గ్రామపంచాయతీ కార్మికులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.



కనగల్ మండల కేంద్రంలో..



నాంపల్లిలో..

నిరసన ర్యాలీ

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నకిరేకల్‌లో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, వంటెపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, రాచకొండ వెంకట్‌గౌడ్, సాకుంట్ల నర్సింహ, గింజల లక్ష్మీ, సూరారపు లింగయ్య, మల్సూర్ లక్ష్మణ్‌రావు, వంటెపాక కృష్ణ, కొప్పుల అంజయ్య పాల్గొన్నారు. అదేవిధంగా ఎఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ, పీవైఎల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంబటి చిరంజీవి, పుసుపులేటి సోమయ్య, అంబటి నర్సయ్య, బండారి మురళి, చింతల ప్రభాకర్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పలు సంఘాల కార్మికులు కట్టంగూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, గుడుగుంట్ల రామకృష్ణ, ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, తండు నాగయ్య, పెందోటి నర్సింహ, దాసరి ప్రవీణ్, ఎండీ లతీఫ్, చంద్రయ్య, బొమ్మకంటి శ్రీను, యాదయ్య, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన, జీపీ కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

చండూరు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు నశించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా ఇందిరా గాంధీ చౌరస్తా నుంచి చండూర్ మార్కెట్ వరకు అన్ని రంగాల కార్మికులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయగౌడ్, మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అన్నెపర్తి వెంకన్న, కార్యదర్శి కత్తుల సైదులు, ఉపాధ్యక్షుడు నల్లగంటి లింగస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ముంత వెంకటేశ్వర్లు, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పాశం లింగయ్య, ఉపాధ్యక్షుడు చిన్న వెంకన్న, వెంకటాచారి, కొండల్, నాగిళ్ల లక్ష్మణ్, బేరే భిక్షమయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి: కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ శుక్రవారం వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కేతేపల్లి మండలంలో ప్రశాంతంగా కొనసాగింది. ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు కేతేపల్లి, గుడివాడ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, సీఐటీయూ నాయకులు ఎ.సుధీర్, వంగూరి వెంకన్న, రాజు, గోలి ఎల్లయ్య పాల్గొన్నారు.

నాంపల్లి: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మండల వ్యాప్తంగా నిరసనలు, ర్యాలీ చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలోని మానవహారం నిర్వహించారు. ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు కవిత, లలిత, మమత, సునిత, రజిత, అరుణ, నీలిమా, గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లేటి హరికృష్ణ, మరియమ్మ పాల్గొన్నారు.

20న ఉపన్యాస పోటీలు

నల్లగొండ టూటౌన్: జాతీయ యువజన పార్లమెంట్ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న ఉదయం 10 గంటలకు నల్లగొండలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరి 1నాటికి 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా కేంద్రంలోని నెహ్రూ యువ కేంద్రంలో గాని, 9052798602 నంబర్‌లో గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

కేజీబీవీ తనిఖీ

నాంపల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి సీహెచ్.యోగేంద్రనాథ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలు, క్యాష్ బుక్, స్టాక్ రిజిస్టర్, స్టోర్ గదిని పరిశీలించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఏఓ భిక్షం, ఎస్‌ఓ డి.విజయశ్రీ, ఫుడ్ ఇన్‌చార్జ్ శ్రీలత, అకౌంటెంట్ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం

కనగల్: మండల పరిధిలోని చెట్లచెన్నారం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈఓ తరి రాములు సందర్శించి మధ్యాహ్న భోజనం నిర్వహణపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో రిటైర్డ్ వీఆర్‌ఓ పేర్వాల వెంకటేశ్వరరావు పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, శానిటేషన్, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.30వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీఎం నరహరి, మాజీ సర్పంచ్ గన్నెబోయిన గంగమ్మచంద్రయ్య తదితరులున్నారు.

రైతులకు చేయూత

కనగల్: మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో కొత్తచెరువు కింద రైతులు సాగుచేసిన పంటల పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయి. రైతులను ఆదుకుని పాతచెరువు తూము నుంచి నీరు తీసుకురావడానికి గ్రామానికి చెందిన శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేశం శుక్రవారం రూ.10,000 రైతులకు అందించారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు ‘ఆదర్శ’విద్యార్థిని



వి. ఝాన్సీ

కనగల్: మండల కేంద్రంలోని శ్రీ అక్కెనపల్లి వెంకటేశ్వర్‌రావు మెమోరియల్ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వి.ఝాన్సీ జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు ఈ పాఠశాల ప్రిన్సిపాల్ మమత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని ఝాన్సీని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కేతేపల్లి: మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం రాత్రి సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. సివిల్ సప్లై అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పలు గ్రామాల్లో పీడీఎస్ బియ్యం దందా జోరుగా జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు నకిరేకల్ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, పోలీసులు కలసి గురువారం ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కేతేపల్లికి చెందిన జటంగి వీరయ్య ఉప్పలపహాడ్ గ్రామంలో అద్దెకు తీసుకున్న ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని నకిరేకల్‌లోని మండలస్థాయి స్టాక్ పాయింట్‌కు తరలించారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన వీరయ్యపై కేసు నమోదు చేశామని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి తెలిపారు.

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్ గ్రామశివారులో జీఎస్‌ఆర్ ఫౌల్ట్రీఫాంలో అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నకిరేకల్, పెదవూరకు చెందిన పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్లు(డీటీసీఎస్) జ్యోతి, ముక్తార్ టీం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టుకున్నారు. పట్టుబడిన బియ్యాన్ని సీజ్‌చేసి నకిరేకల్‌లో గల ఎంఎల్ఎస్(మండలస్థాయి స్టాక్ పాయింట్)కు తరలించినట్లు తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న మాధారంకలాన్ గ్రామానికి చెందిన కట్ట ప్రవీణ్ నుంచి పీడీఎస్ బియ్యాన్ని జీఎస్‌ఆర్ పౌల్ట్రీఫాం యజమాని మండడి అంజిరెడ్డి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారివెంట నల్లగొండకు చెందిన పౌరసరఫరాలశాఖ ఆర్ఐ లింగస్వామి ఉన్నారు.

ఎంపీడీఓకు ఫిర్యాదు

కనగల్: మండల పరిధిలోని అమ్మగూడెం మాజీ సర్పంచ్ సింగం కోటేశ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ గ్రామస్తులు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జయరామ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. విచారణ చేసి నిధులను రికవరీ చేయాలని కోరారు.

యోగాపై అవగాహన

నకిరేకల్ : చిన్నారులు పాఠశాల స్థాయి నుంచే యోగాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని విశ్వ హిందూ పరిషత్ మాతశక్తి జిల్లా ప్రతినిధి పందాల వసంత సూచించారు. రథ సప్తమి సందర్భంగా నకిరేకల్‌లోని నారాయణ, ఎస్‌పీఆర్ పాఠశాలల్లో శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ మాతశక్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా, సూర్య నమస్కారాలపై అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ కన్నయ్యగౌడ్, మాతశక్తి ప్రతినిధులు గంజి కల్పన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలి

నల్లగొండ టూటౌన్: పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజా అలీ, సుర్వి శంకర్, గడ్డం శీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



నార్కట్‌పల్లి : కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

చిట్యాల: మండలంలోని వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మరికొందరు విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విధులు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాణాల శ్రీనయ్య, ఉపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, గంపల రవీందర్‌రెడ్డి, మల్లేశం, సరిత, కరీం, శోభ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు మంత్రులుగా వివిధ శాఖల అధికారులుగా, ఉపాధ్యాయులుగా ఒకరోజు బాధ్యతలు నిర్వర్తించారు. ఎంఈఓ కూకుట్ల నర్సింహ, ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, ఉపాధ్యాయులు ఆదిమల్ల మణిరాజ్, వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: వనిపాకలలో..

జాతకం చెబుతానని నమ్మించి పుస్తెలతాడు అపహరణ

శాలిగౌరారం: దయ్యాలు, బూతాలను తరిమివేస్తామని, జాతకాలు చెబుతామని కొందరు గ్రామాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం చిత్తలూరు గ్రామానికి చెందిన ఓ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్ఐ ఐలయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన తరాల సోమమ్మ అనే వృద్ధురాలు ఈ నెల 9న ఉదయం ఇంట్లో పనులు చేసుకుంటుండగా ద్విచక్ర వాహనంపై కాషాయ దుస్తులు ధరించిన ఓ యువకుడు వచ్చి జాతకం చెబుతానని అన్నాడు. ఆమెకు నరదిష్టి ఉందని తాయత్తు కడితే పోతుందని నమ్మించాడు. యువకుడి మాటలు నమ్మిన వృద్ధురాలు తాయత్తు కట్టాలని కోరడంతో మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడుకు తాయత్తు కడుతున్నట్లు నటించి ఆమె బంగారు పుస్తెలతాడును తెంచుకొని ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. సోమమ్మ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఐలయ్య రాత్రి విలేకరులకు తెలిపారు.

ఆకారంలో సంచరించిన ముఠా వ్యక్తులు

జాతకాల పేరుతో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులు శుక్రవారం ఆకారం గ్రామంలో తిరిగినట్లు తెలిసింది స్థానికులు కొందరు ఆ యువకులను మాటల్లోముంచి వారిని సెల్‌ఫోన్‌లో ఫొటీసి వివరాలు సేకరించగా ఒకరి పేరు బొమ్మిళ్ళ మారయ్య(20) అని మరొకరి పేరు ఏదో చెప్పారని తెలిపారు. వారి స్వగ్రామం ఖమ్మం జిల్లా పల్లెగూడ అని చెప్పినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల అనుమానాన్ని పసిగట్టిన ఆ యువకులు ద్విచక్ర వాహనంపై పరారయ్యారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ప్రారంభం

కనగల్: మండల పరిధిలోని చినమాదారంలో గల కుమ్మరిగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి, గణపతి, నవగ్రహ, సుబ్రహ్మణ్య, రేణుక ఎల్లమ్మ ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ మల్లికంటి రాజు మాట్లాడుతూ ఈ నెల 19న యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ దేప నరేందర్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకటరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల కోటయ్య, రవి, బసవయ్య పాల్గొన్నారు.

నెల్లిబండలో..

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామంలో బొడ్రాయి, కోట మైసమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు గోపూజ, గ్రామ ప్రదక్షిణ, మహాగణపతి పూజతో ఉత్సవాలు నిర్వహించారు. బొడ్రాయి, విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు.

శ్రీ భక్త మార్కండేయ స్వామి కల్యాణం

నాంపల్లి: మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో శుక్రవారం కల్యాణం, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు సహకరించిన కర్నాటి విద్యాసాగర్, ఉప్పల సత్యనారాయణ, వీరమల్ల లవయ్య, సంగెపు పరందాములు, మోర శ్రీకిషన్, నక్క సోనీ చంద్రశేఖర్, రుద్ర వెంకటేశ్వర్లను ఆలయ చైర్మన్ కోట రఘునందన్, కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఆలయ వైస్ చైర్మన్ గోలి గోపికృష్ణ, కర్నాటి నాగరాజు, గణేశ్, కోట మల్లేష్, పూజారి కర్నాటి పాపయ్య, రాఘవశర్మ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



కనగల్ : వేడుకల్లో భాగంగా కోలాటం వేస్తున్న మహిళలు

శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులతోపాటు పలువురు పూజలు చేసి స్వామివారి కల్యాణం నిర్వహించారు. శనివారం రథోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకుడు శ్రీనివాసశర్మ తెలిపారు. ఆలయ చైర్మన్ సిరసవాడ భిక్షం, ప్రధాన కార్యదర్శి కొంపల్లి నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షుడు మలిగిరెడ్డి నర్సిరెడ్డి, కోశాధికారి ఎడ్ల కాశయ్య, సభ్యులు పాల్గొన్నారు.

కళాశాలను సీజ్ చేయాలి

నల్లగొండటూటౌన్: ప్రభుత్వ అనుమతులు లేకుండా అంధుల పాఠశాలలో నడిపిస్తున్న అరోరా జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రూనాయక్‌కు ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేట్ కళాశాలలు స్టేషనరీ పేరుతో వేల రూపాయలు దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలి

నల్లగొండ టౌన్: బీసీ యువత రాజకీయాల్లోకి వచ్చి రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ అన్నారు. శుక్రవారం నల్లగొండలోని బీసీ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ బీసీ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుంకరి మల్లేష్ వర్మ, రామన్నపేట మండల అధ్యక్షుడిగా నర్సింహాచారిలకు భరత్ నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ బీసీ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి మల్లేష్ వర్మ, సతీష్, సంపత్ యాదవ్, పి.నాగరాజు, అఫ్జల్‌ఖాన్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ

చిట్యాల: ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఉపాధి కోల్పోతున్నామని నిరసన వ్యక్తం చేస్తూ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిట్యాలలో శుక్రవారం ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు కుక్కల ముత్తయ్య, గౌరవాధ్యక్షుడు గండమల్ల శంకర్, ఉపాధ్యక్షుడు బరాల వెంకన్న, ఆగు సైదులు, బూడిద వెంకన్న, వేముల కొండ యాదయ్య, చిట్యాల–మునుగోడు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తుల జనార్దన్ గౌడ్, ఉపాధ్యక్షుడు దొడ్డి శ్యామ్, బత్తుల నర్సింహ, నరేష్, యాదయ్య, కలీం, రాములు పాల్గొన్నారు.

అక్రమ పట్టా చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలని వినతి

కట్టంగూర్ : ఇళ్లు, ఇంటి స్థలాలను అక్రమంగా వ్యవసాయ భూమిగా మార్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని మునుకుంట్ల గ్రామ ప్రజలు డైరెక్టర్ జనరల్(విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్) హైదరాబాద్‌లో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చిరబోయిన వీరయ్య, వి శంకరయ్య, వి భిక్షమయ్య, పద్మ, సైదమ్మ, ఎల్లయ్య, రమణ, కె లచ్చయ్య, వీరయ్య పాల్గొన్నారు.